హైదరాబాద్ మార్చి 21

పిల్లల సాహిత్య విషయంలో 16వ బహుమతిపోటీ నిర్వహిస్తున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది. పిల్లల సాహిత్య విషయంలో అనర్గళ రచయితలు, ప్రతిభావంతులు ఈ పోటీకి సంబంధించిన సమాచారాన్ని ఆంధ్ర పదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు నుంచి పొందవచ్చు. ఈ పోటీ తెలుగు భాషలో నిర్వహించబడుతుంది.

పోటీకి సంబంధించిన సమాచారం తెలుసుకోవలసినవారు దరఖాస్తుతోపాటు 46 పైసల స్టాంపులతో అతికించిన పొంతిరిగిన కవరును జతపర్చి చిరునామా గల కవరును జతపర్చి చిరునామా కూడా ఈ పోటీకి సంబంధించిన "సమాచారము ప్రచురణ నియమావళి" ప్రతులు లభిస్తాయి. నిర్ణీత పేజీతోపాటు సంస్థలను 1971 మార్చి 31వ తేదీలోగా విద్యాశాఖ డైరెక్టరుకు నిరసనట చేసివలసిన

హిందీయేతర రాష్ట్రాల హిందీ రచయితలకు బహుమతులు

న్యూఢిల్లీ, మార్చి 21

హిందీయేతర రాష్ట్రాలలోని, (తమ మాతృభాష హిందీకానివారు) హిందీ రచయితలను ప్రోత్సహించే ఉద్దేశంతో, కేంద్ర ప్రభుత్వవిద్యా సాంఘిక సంక్షేమశాఖవారు అలాంటివారు హిందీ రచనలకు నగదు బహుమతులిస్తున్నారు 1966-67 లో ఈ పథకం మొదలయింది. ప్రతి యేడూ ఈ పథకం మేరకు నెయ్యేనిదూపాయల మొదటి బహుమతులు 15 అయిదేసివందల రూపాయల రెండవబహుమతులు 13 ఇస్తూఉంటారు.

1970-71 సంవత్సరంలో బహుమతులకుగాను, హిందీయేతర రాష్ట్రాలకు చెందిన రచయితలనుంచి మొత్తం 86 రచనలు పరిశీలనకు వచ్చాయి. విజేతలో. ఆరింటిని మొదటి బహుమతికి అయిందింటిని రెండవబహుమతికి అర్హమయిన విగా నిర్ణయించడం జరిగింది.

వెయ్యిరూపాయల మొదటి బహుమతిని పొందినవారిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖామాత్యులు శ్రీ వి.వి. నరసింహారావు ఒకరు "సమ్రాట్ వజీ" అనే గ్రంథానికిగాను అయనకు ఈ బహుమతి ఇస్తున్నారు అస్సామీ, బెంగాలీ మలయాళం, పంజాబీ తమిళం మాతృభాషలుగా కల వారే అయిదుగురు రచయితలకు కూడా మొదటి బహుమతివచ్చింది.

ఒక అయిదువందలరూపాయలరెండవ బహుమతిపొందిన వారిలో. డాక్టర్ వి. అదేశ్వరరావు ఒకరు "అంతరాత్మ" అనే గ్రంథానికిగాను అయనకు ఈ బహుమతివచ్చింది. ఈబహుమతికి ఎన్నికైన వారిలో కాశ్మీరీ, పంజాబీమాతృభాషగా కల వారొక్కొక్కరు కన్నడభాష మాట్లాడే వారిద్దరూ ఉన్నారు.

చంద్రమండలంపై ఐదవసారి లూనాఖోడ్ పరిశీలనలు

మాస్కో మార్చి 21

చంద్రగోళంమీద పరిశీలనలు జరుపుతున్న లూనాఖోడ్-1లో గతరాత్రి ఏర్పరచుకున్న కమ్యూనికేషనుమరలా తిరిగి సాంకేతిక ప్రారంభించిన 600 మీటర్ల వ్యాసంగల కల పరిశీలనను కొనసాగించుతోందని తెలిసిందని టాస్ వార్తాసంస్థ చెబుతోంది. ఆ గుంటయొక్క సర్వదిగ్దర్శక రాయాదితాలను తీసిన తరువాత అది మరొక చిన్న గుంటలోకి దిగింది. దీని వ్యాసం దాదాపు 200 మీటర్లు. ఈ చిన్న గుంటయొక్క సర్వదిగ్దర్శక రాయాదితాలు కూడా తీయబడాయి అదే సమయంలో చంద్రమండలపు మట్టి యొక్క రసాయనిక వృద్ధక్రియ కూడా సాగించబడింది. ఈ కమ్యూనికేషను కార్యక్రమం సాగుతున్నకాలంలోనే, స్వయంచోదిత చంద్రశకటం లూనాఖోడ్-1 పెద్ద గుంటలోనుంచి గట్టుమీదికి ఎక్కి దాని అంచున కొంతసేపు నిలబడింది.

ఈ కమ్యూనికేషను కార్యక్రమం అయిదు గంటలసేపు జరిగింది. లూనాఖోడ్ తన పనిని ఇంకా కొనసాగించుతోంది.

పశ్చిమ జర్మనీలోని బోఖుమ్ అబ్జర్వేటరీ డైరెక్టరు హెచ్ కమెన్‌స్కీ, కాస్ నగరంలోని టాస్‌కార్యాలయానికి పంపిన ఒక టెలిగ్రామలో మార్చి 9వ తేదీన చంద్రోపరితలం నుంచి లూనాఖోడ్ 6 గంటలసేపు ప్రసారం చేసిన సంకేతాలు టెలివిజన్ చిత్రాలు తమ అబ్జర్వేటరీకి అందాయని చెప్పారు టెలివిజన్ చిత్రాలు ఉత్తమ శ్రేణికి చెందినవని "ఈ ప్రసారంపై మాకు చాలామంచి అభిప్రాయం కలిగింది" అని ఆయన అన్నారు.

చంద్రగోళంమీద వుండే చలి, వేడిమి, వాతావరణ పరిస్థితి రేడియేషను ఉల్కా పతనాలు మొదలైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకునిమరీ లూనాఖోడ్-1 సాధించిన ఫలితాలు సాంకేతికంగా అద్భుతమైనవని జర్మన్ నిపుణుడు అన్నారు.

ఉపాధ్యాయుల జీతాల బకాయిలచెల్లింపు ఏర్పాటు దృష్ట్యా ధర్నా విరమణ

హైదరాబాద్ మార్చి 21

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హైదరాబాద్ శాఖ కార్యదర్శి శ్రీ జి. రాములు నేడొక ప్రకటన చేస్తూ ఉపాధ్యాయుల బకాయిల చెల్లింపు దృష్ట్యా నేటి నుండి చేయబోయే ఆందోళనను విరమించుకోవడమైనదని జిల్లా పరిషత్ అధికారులు తమకు భాగ్యానం చేశారనీ, ఈ కారణంగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించామనీ తెలియజేసారు.

కాపు పండితుల జీతాలలో మినహాయింపులను నిలుపుదల చేసే విషయం కూడా ప్రతినిధివర్గం దర్శించిందనీ హైకోర్టు ఉత్తర్వు దృష్ట్యా లోతైన పుండ్ల అదనపు పరిశీలనతో ఫలితాలు సాంకేతికంగా అద్భుతమైనవని జర్మన్ నిపుణుడు అన్నారు.

ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలు 1971

విద్యార్థి డైమండ్ పాకెట్ గైడ్లు

ఎస్.ఎస్.సి. 11వ తరగతి పబ్లిక్ పరీక్షకు కూర్చుని అందరి విద్యార్థులకు సామాన్య తీరు పరీక్షలు నిర్వహించే నాణ్యమైన మరియు పరీక్షలలో విద్యా ప్రతిభకు అవకాశాలు లభించేలా అభ్యర్థిమనకు సిద్ధమైనవి అన్ని పుస్తకముల పేజీలలో తప్పించుకొను బాధకు పోకుండా ఉండేలా మీలము నడుచుకొని 12-16 వంటివి రాయడానికి ప్రశ్న తప్పించుకొనండి లేదా పీఠంలో నున్న బుక్‌పోస్టులో కొనండి.

విద్యార్థి పబ్లికేషన్స్,

2 లాల్‌బహదూర్ స్టేడియం. హైదరాబాద్-1.

NEW HUGE SAVINGS FREE WRIST STAMP GUARANTEED 2 YEARS

YASHICA WRIST WATCH TYPE TRANSISTOR

Japan model

PRICE Rs. 98/- ONLY

WRITE FOR FREE LITERATURE

YASHICA JAPAN SUPPLIES HARINAGAR ASHRAM NEW DELHI-14

ఈ కాఫీ ఎంత ఉత్తమమైనది! తయారుచేసే అందమైన చేతులంత... ...మీ!

ఈ మంచి కాఫీని మంచి రుచిలో తయారుచెయ్యడానికి 2 నిమిషాలు వినియోగించండి!

Model courtesy, AIR INDIA

పోల్‌సన్స్ ఫ్రెంచి కాఫీ

గుంటూరు గిరిజన్ బ్రదర్స్, మంచి సువాసనలో ఉన్న కాఫీని ఇస్తుంది ఎంతో గర్వంగా వుంటుంది.

దేశంలో అభివృద్ధి పథకాలకై బ్రిటన్ నుండి 29 కోట్ల రుణం

న్యూఢిల్లీ మార్చి 21

భారతదేశంలో అభివృద్ధి పథకాలకు బ్రిటన్ నుంచి రు 28 కోటి 80 లక్షల రూపాయలు అప్పుగా లభించే మూడు ఒప్పందాలపై ఢిల్లీలో సంతకాలు జరిగినవి

ఈ ఒప్పందాలపై ఇండియాలోని బ్రిటిష్ హైకమీషనరు సర్ మోరిస్ జాన్, భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి డాక్టరు బి జి పటేల్ సంతకాలు చేశారు భారతదేశంలో జరిగుతున్న అభివృద్ధి పథకాల కవసరమయ్యే సరంజామాలో పెద్ద యంత్రాలవంటి వాటిని బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకోవడానికి ఈ డబ్బు లభించుతుంది.

వీటిలో మొదటిఅప్పు యుకె-ఇండియా ఇన్వెస్ట్‌మెంట్‌లోన్ 1971 జిని ప్రకారం రు 28కోట్లు లభించుతవి. ఈ మొత్తాన్ని ఈ క్రింది విధంగా కేటాయించారు.

భారతదేశంలోని వాణిజ్య రంగంలోని సంస్థలు భారీ యంత్రాలవంటి వాటిని దిగుమతి చేసుకోవడానికి రు 9 కోట్లు.

భారతదేశంలోని ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలు భారీ యంత్రాలవంటి వాటిని దిగుమతి చేసుకోవడానికి రు. 9 కోటు.

నేషనల్ స్మాల్ ఇన్‌డస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా భారీయంత్రాలవంటి వాటిని చిన్న పరిశ్రమలు దిగుమతి చేసుకొనడానికి రు. 1-8 కోట్లు.

యంత్రాలను కొనే నిమిత్తం పారిశ్రామిక ఆర్థిక మండలి మంచి ధన సహాయం పొందే పరిశ్రమలు భారీ యంత్రాలను దిగుమతి చేసుకునే నిమిత్తం రు. 1-8 కోట్లు.

రెండవ అప్పు యుకె-ఇండియా ఐ.సి. ఐ.సి బిలోన్ 1971, పరిశ్రమల పరవతి పెట్టుబడి మండలి నుంచి డబ్బు లభించే సంస్థలు భారీ యంత్రాలను దిగుమతి చేసుకునే నిమిత్తం యీ అప్పు రు. 1-8 కోట్లు లభించుతుంది

మూడవ అప్పు - యుకె - ఇండియా మిక్స్డ్ ప్రాజెక్ట్ లోన్ 1975 బ్రిటన్ సహాయంతో బ్రిటన్‌నుంచి సంలభామామూ సలహాలవంటి వాటినీ లభించజేసుకునే పెద్ద ప్రాజెక్టులకు, యీ అప్పు మొత్తం రు 64 కోట్లు లభించుతుంది. రెండు ఎరువుల కర్మాగారాలను ఇండియాలో నిర్మించే పథకం, భారత నౌకాయాన సంస్థల కోసం బ్రిటన్‌లో నౌకలను గురించి యీ ఉభయదేశాల ప్రభుత్వాలూ చర్చించుతున్నవి.

ఇటీవల సంవత్సరాలలో బ్రిటన్‌నుంచి భారతదేశానికి లభించిన అప్పులన్నింటి వలెనే యీ అప్పుల భాలాకు వాయిదాలను 7 సంవత్సరాలవరకూ వెల్లించవచ్చునని అరంభంలోనే. వడీ ఉండదు అప్పు మొత్తాలను 25 సంవత్సరాలలో చెల్లించవచ్చు.

నాలుగవ పంచవర్ష ప్రణాళిక అమలు జరిగే అఖరి నాలుగు సంవత్సరాలలో యిచ్చినని భారతదేశానికి బ్రిటన్ బాగ్దాదు చేసి వుండిన రు 129 6 కోట్ల అప్పులోనివి ఇప్పుడు ఇచ్చిన అప్పులు

అంటువ్యాధివల్ల 85మంది మృతి

మండి (హిమాచల్ ప్రదేశ్ మార్చి 21 (పి టి. ఐ)

హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో గల గదగూషాని గ్రామంలో అంటువ్యాధి వల్ల కనీసం 85 మంది మృతిచెందారని ఒక అధికార నివేదికవల్ల తెలిసింది

పాఠశాలల పని వేళలలో మార్పు

హైదరాబాద్, మార్చి 21 (పిటిఐ)

జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం సాగుతున్నందువల్ల, వేసవికాలం వస్తున్నందువల్ల ఈ నెల 22వ తేదీ నుండి అన్ని పాఠశాలలోను తరగతులు రోజూ ఉదయం 7-30 నుండి 11-00 గంటల వరకు మాత్రమే నిర్వహించాలని నిర్ణయించినట్లు విద్యాశాఖ వైదాదికారి విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

జనాభా లెక్కలు సేకరిస్తున్న ఉపాధ్యాయులందరూ పాఠశాలలలో తరగతులు పూర్తయ్యాక ఆ కార్యక్రమానికి వెళతారు

జనాభా లెక్కలు సేకరించే ఉపాధ్యాయుల పనికి అడ్డురాని పక్షంలో 10వ తరగతి, 7వ తరగతులకు ఉదయంపూట కానుల సమయం తరువాతకూడా అవసరమైతే స్పెషల్ క్లాసులు నిర్వహించేందుకు సెకండరీ పాఠశాలలు. అప్పర్ ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అనుమతి ఇచ్చారు.

నిజామాబాదు తెలుగు రచయితల సమావేశం

నిజామాబాదు, మార్చి 21

నిజామాబాదుజిల్లా తెలుగురచయితల సంఘసమర్పణత్యనిమావేశము మార్చి 27వ తేదీ ఉగాదిరోజు రా 6 గంటలకుసాంఘిక గీతాభవనంలో జరుగుతుంది విరోధికృత సంవత్సరమునకై నూతన కార్యవర్గపు ఎన్నికల తర్వాత వసంతోత్సవపు కవి సమ్మేళనము జరుగును సభ్యులు తమ నిత్యత్వరయనములను ముందుగా తెలిపించవలెనని ప్రధానకార్యదర్శి మామిండ్లరామ గారు విజ్ఞప్తి చేస్తున్నారు

'ధర్మదాత'కు ఫిలింఫేర్ అవార్డు

బొంబాయి మార్చి 21

రవీంద్ర ఆర్ పిక్చర్స్‌వారి 'ధర్మదాత' చిత్రానికి 1970 సంవత్సరపుత్తమ తెలుగుచిత్రంగా 'ఫిలిమ్‌ఫేర్' అంగ్లపత్రిక అవార్డు లభించినది.

గ్రంథాలయ నిర్వహణలో స్వల్పకాలికకోర్సు

హైదరాబాద్ మార్చి 21

ఎయిడెడ్ గ్రంథాలయాలు చిన్న గ్రంథాలయాలు నిర్వాహకులకై ఈ నెల 27వ తేదీ నుండి వచ్చే నెల 10వతేదీవరకు హైదరాబాద్ సికింద్రాబాద్‌లలో స్వల్పకాలికకోర్సులను ఆంధ్రప్రదేశ్ పౌరగ్రంథాలయ సంఘం నిర్వహించనుంది.

వివరాలు తెలుసుకో దలచిన వారు హైదరాబాద్-24 బాదర్‌ఘట్‌లోని హైదరీ సర్కులేటింగ్ లైబ్రరీలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ లైబ్రరీస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిని సంప్రదించవచ్చు.

వివాహం

బాలానగర్‌లోని రంగనాథ్ కెమికల్స్ ప్రొప్రైటరీ శ్రీ పాలాల నరసింహం తన కుమార్తె చి॥ సౌ॥ జ్యోతిరాణి దత్తర్వ్ బ్యాంక్ ఉద్యోగి శ్రీ ఎ ఆర్ భాస్కర రావుకూ, తన కుమారుడు శ్రీ కె ఎస్. వెంకటరావు శ్రీ ఎల్ కృష్ణమూర్తి కుమార్తె చి॥ సౌ॥ విజయలక్ష్మికూ ఈనెల 18, 14 తేదీలలో వివాహం మహోత్సవాలు జరిపారు.

మారేడ్‌పల్లి కమ్యూనిటీహాలులో జరిగిన విందుకు జంటనగరాలలోని ప్రముఖులు విచ్చేసి వధూవరులనాశీర్వదించారు

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టరాదని విజ్ఞప్తి

చంద్ర రాజేశ్వరరావుకు తిరిగి సుందరయ్య సూచన

కలకత్తా, మార్చి 21 (యు ఎన్ ఐ)

పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోనికిరా కుండా నిలదీయడానికి అన్ని పార్టీలూ చర్చలు కొనసాగించవలసినదిగా మిత్రవాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ చంద్రరాజేశ్వరరావుకు మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ పి సుందరయ్య పరోక్షపారిజ్ఞప్తి చేసారు

శ్రీ సుందరయ్య మీడియాకు చేసిన విజ్ఞప్తిలో శ్రీ రాజేశ్వరరావు ఇచ్చిన సమాధానాన్ని తిరిగి సమాధానం అన్నారు అయిన పైవిజ్ఞప్తి చేసారు

పస్తుతం పరస్పర ఆరోపణలకు దిగరాదని శ్రీ రాజేశ్వరరావును అయన కోరారు

హత్యాకాండకు మార్క్సిస్టులదే బాధ్యత అనీ ఈ విషయాన్ని బహిరంగంగా అమాదిస్తేతప్ప చర్చలకు అవకాశంలేదని శ్రీ రాజేశ్వరరావు గమ సమాధానంలో ఇంతకముందు తెలిపారు

మితవాద కమ్యూనిస్టు ఇతరపార్టీల కార్యకర్తలను మార్క్సిస్టులు హత్య చేసారన్న ఆరోపణను శ్రీ సుందరయ్య ఖండించారు

కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోనికి తీసుకు రావడానికి ఈ ఆరోపణలు ఒక పాకు అనీ పిటితో పలులను మోసం చేయజాలరని శ్రీ సుందరయ్య తెలిపారు

గత సంవత్సరంలో పోలీసులు సక్సెస్‌ఫుల్ రౌడీల సహాయంతో కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టులు 280 మంది మార్క్సిస్టులను కార్యకర్తలను పార్టీ సానుభూతి పరులను హత్యచేసినారని అయన ఆరోపించారు రెండవలో కూడా 40 మంది పార్టీ కార్యకర్తలను హత్యచేసినట్ల అయన ఆరోపించారు.

జనాభా గణకులతో సహకరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 21

జనాభాలెక్కలకై వచ్చే గణకులతో అన్నివిధాల సహకరించాలని రాష్ట్రప్రజలకు జనాభాలెక్కల కార్యక్రమం రాష్ట్ర డైరెక్టరు శ్రీ టి. వేదాంతం విజ్ఞప్తిచేసారు

ఈసందర్భంలో ఆయన జారీచేసిన ప్రకటనలో ఇలా అన్నారు

1971 జనాభాగణన కార్యక్రమం ఈ నెల 10వ తారీఖున పారంభించబడింది జనలెక్కల సేకరణ యీనెలాఖరువరకూ జరిగే సంగతి ప్రజలందరికీ విదితమే ఈ సందర్భంలో కావలసిన సమాచారం సేకరించడానికి మీయింటికివచ్చే జనాభా గణకుడు కేవలం స్వచ్ఛంద కార్యకర్తగా దేశసేవా దృక్పథం తోకార్యాన్ని నిర్వహిస్తున్నాడు ఈజనాభా లెక్కల పాము ఖ్యతనుగూర్చి, దేశవ్యాప్తంగా జరిగే యీ కార్యక్రమం విలువలనుగూర్చి, పత్రికల ద్వారాను, రేడియోద్వారాను ప్రజలు గ్రహించేశారు జనలెక్కలు కేవలం గణాంక వివరాలకొరకేతప్ప పౌరులకు విరుద్ధంగా ఎటువంటి విచారణలోగాని న్యాయస్థానాలలోగాని వాడరని భారతీయ జనాభా గణనచట్టం హామీనిస్తోంది

జనాభా గణకునితో అన్నివిధాలా సహకరించి అతను అడిగిన వివరాలు చెప్పడం ప్రతిపౌరునివిధి అలా సహకరించకపోవడంగాని తిరస్కరించడంగాని భారతీయ జనాభా గణనచట్టం క్రింద శిక్షార్హమైన నేరమౌతుందని గమనించాలి.

ప్రణాళికలకూ యితర ప్రణాళికాయుత అరమైన పనులకూ ఉపయోగపడే ఈ జనాభా లెక్కల కార్యక్రమంలో జనాభా గణకునితో సహకరించమని ఆంధ్రప్రదేశ్ జనాభా గణన కార్యక్రమపు డైరెక్టరు ప్రజలందరికూ విజ్ఞప్తి చేస్తున్నారు.

కొడెపాకలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి కేర్ సంస్థ సహాయం

నంగారెడ్డి, మార్చి 21

మెదక్‌జిల్లా కొడెపాక గ్రామంలో ఆరువల ఏర్పాటైన సహకార ఇరిగేషన్ పథకం ఇదివరకు సాలకు ఒకపంట పండించే రైతులు ఇప్పుడు రెండు పంటలు పండించటానికి తోడ్పడుతుంది. ఈసహకార పథకానికి అమెరికన్ కేర్ సంస్థ సహాయపడుతున్నది

ఈ పథకం ద్వారా మంజీరానది నీటిని అక్కడి పేద ఎకరాల పొలాలకి అందజేయడానికి ఏర్పాట్లు సంకల్పించినది ఈపథకానికి కేర్ సంస్థ నాలుగులక్షల రూపాయలు ఖర్చు చేసే పైపర్ పంపులు అందజేసింది

ఈ గ్రామంలోని 200 రైతు కుటుంబాలకు ఈ పథకంవల్ల వరయోజనం కలుగుతుంది కాంక్రీటుతో నిర్మించి పెద్ద బావిలోకి మంజీరానది జలాన్ని పంపుచేసి నిల్వచేసి అక్కడినుంచి పొలాలకుపైపే ఏర్పాటు ఈ పథకంలో ఉన్నది ఈ బావిలో నీటి మట్టాన్ని పొలాల మట్టానికి పైగా ఉంచేలా చేసారు ఇందుకు పైపర్ పంపుసెట్లు ఉపయోగపడినాయి ఈ బావి నుంచి నీరు పొలాలకు ప్రవహిస్తుంది ఇందుకు నాలుగుగుండ్ల వ్యాస పరిమాణం గల కాంక్రీటు గొట్టాలను ఉపయోగిస్తారు

ఇప్పుడు ఈ గొట్టాలు మూడు కిలోమీటర్ల దూరం వేసే పని జరుగుతున్నది జూన్ నాటికి అది పూర్తకావచ్చు 200 మంది సానిక పనివారు ఈ గొట్టాలువేసే పనిచేస్తున్నారు

గా॥ రైతులు ఈ పథకానికివచ్చిన సహకారం అందిస్తున్నారు. ఇందువల్ల లభించిన ప్రోత్సాహంతో ఇలా కలెక్టర్ ఎం. ఎస్ చక్రపాణి ఇప్పుడు చుట్టుపక్క గ్రామాలనుకూడా ఈ స్కీములో చేర్చించ యత్నిస్తున్నారు

ఈపథకానికి మొత్తం 60లక్షలరూపాయలుఖర్చుఅవుతుంది దీనినిసగం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అప్పులరూపంలో ఇస్తున్నది కాగా కేర్ సంస్థ ఇతర అవసర సామగ్రిని సమకూరిస్తున్నది

కేర్‌సంస్థ ఈపథకంమీద పెట్టిఖర్చును రైతులు తిరిగి చెలిపారనిఆంధ్రప్రదేశ్‌లో కేర్ అధికారి రమేండ్ పాల్ చెప్పారు

"ఈనీరులను రైతులుయంత్ర సామగ్రి కొనుక్కోటానికి అప్పులివ్వటానికి వరవతి నిధిగా ఉపయోగిస్తారు" అని అయన చెప్పారు.

ఈ పథకంచేపట్టువల్ల గ్రామాల రైతులలో ఆసక్తి పెరిగేలా చేసింది అని శ్రీ పాల్ తెప్పారు. "లిఫ్ట ఇరిగేషన్ పథకాలను ఒకసారి రైతులు తెలుసుకోవ్వగలిగితే పొలాలకు సమృద్ధిగా నీరు లభించే ఈ సౌకర్యాలు కావాలని వారు కోరుకొంటారు అని అయన అంటారు

కొడెపాక రైతులు మంజీరా నదీ జలాలతో మొదటి పంట వరి. రెండవపంట గోధుమ లేదా మొక్కజొన్న పండిస్తారు.

ఈ లిఫ్ట ఇరిగేషన్ పథకం రైతుల అధికారంపెంచింది తమ ఆదాయాల ఎక్కువ చేసుకొనటానికి అవకాశం కలిగిస్తున్నది

ఈ పథకంలో పనిచేస్తున్న శ్రీ పి సంగమేశం ఇలా చెబుతున్నారు ఇప్పటివరకు ఊరి రైతులందరూ పడి జీతానికి పనిచేయడమేగాక అధికారులు ఉన్నారు ఈ కొత్త పొత్తం వల్ల వ్యవసాయం ఇక్కడి మెరుగవుతుంది.

బృందావనపురంలో హరిజన యువకుని దారుణ హత్య

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూర్‌నగర్ మార్చి 21

నల్లగొండజిల్లా కోదాడు నియోజకవర్గానికి చెందిన బృందావనపురంలో హరిజన యువకుడు కిలపాటి గురవయ్య కుమారుడు గావయ్య అనుమానిని చెట్టుకు కట్టివేసి దారుణంగా హత్య చేసారు

సానిక పదుమట్టెన ఇరవై గృహమందున్న తలుపు లెక్కలు దొంగిలించాడనే నెపంతో గత మూడు రోజులుగా హతుని అనుమానించివిచారించి గ్రామంలో కొందరు ముఖ్యులు ఈ యువకునికి 50 రూపాయలు జరిమానాగా విధించారు కొందరు హతునిగా తలదాచుకొమ్మన జాగావయ్యను గ్రామం వెలుపల కొంత దూరంలో వున్న ఇంజను షెడ్‌వద్దకు తీసుకువెళ్ళి చెట్టుకు కట్టివేసి విజారణలాగానే ఉద్దేశంతో వివరీతంగా మోదగా ఆ యువకుడు అక్కడే ప్రాణాలు విడిచాడు

ఈ సంఘటన ఆ ప్రాంతంలో వివరీతమైన భయాన్ని సృష్టించింది మునగాల పరగణా పోలీసులు ఈ సందర్భంలో కొందరిని అరెస్టు గావించి దర్యాప్తు జరుపుతున్నారు

తైబజారీపన్నురద్దుకై నిజామాబాద్ మున్సిపాలిటీ నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ మార్చి 21

తైబజారీపన్ను, పశువులపన్ను వచ్చే ఏప్రిల్ తేదినుండి రద్దు చేయాలని నిజామాబాద్ మునిసిపాలిటీ నిర్ణయించినది

గత మంగళవారంనాడు మునిసిపాలిటీ చైర్మన్ డాక్టర్ వి. వజ్రరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన మునిసిపల్‌కౌన్సిల్ సమావేశంలో పై నిర్ణయం జరిగినది.

ఈ నిర్ణయం అమలుపర్చడంవలనన్న వ్యాపారస్థులు ఎక్కువగా లాభపడ్తారు సంవత్సరానికి లక్షరూపాయల నష్టం మునిసిపాలిటీ భరించవలసి వస్తుంది.

చెరుకుపంట పోటీలో మహారాష్ట్రకు బహుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ మార్చి 21

1968-69లో జరిగినఅఖిలభారత పాంతీయచెరకు పంట పోటీలో, ప్రథమ స్థానం దక్షిణ ప్రాంతంలో మహారాష్ట్రకు చెందిన శ్రీ శివదాసీ బాపూరావ్‌అవతాడేకూ, ఉత్తర ప్రాంతంలో మధ్యప్రదేశ్‌కు చెందిన శ్రీ ఇంద్రసింగ్‌కూ లభించింది. శ్రీ శివదాస్ హెక్టారుకు 417 64 టన్నుల చెరకు పండించారు శ్రీ ఇంద్రసింగ్ స్వల్పకాలిక పంట కిస్తేంద హెక్టారుకు 218 20టన్నుల చెరకు పండించారు. చెరకుఅధికోత్పత్తికై వ్యవసాయదారులకు ప్రోత్సాహం కల్పించేందుకు భారత ప్రభుత్వం ఇలాపోటీలు నిర్వహిస్తున్నది.

ఉగాది బజారు

హైదరాబాద్, మార్చి 21

ఆంధ్రబాలానంద సంఘం వారు ఈ సంవత్సరపు ఉగాది కార్యక్రమాలు రెండు రోజులు జరుపుతారు

ఈనెల 27 తేది శనివారం వారు నారాయణగూడ బాలానందంహాలులో అందం బజారు పేరుతో జరుగుతాయి. ఉగాది చలువ తోరణం, లక్కిడివ్వు, అదృష్టపుటుట్ట రబ్బరు గుర్రాల పందెము కవులోపిడివ్వు ఉగాది తాంబూలం, కన్నుకి కంకణధారణ మొదలగు వేడుకలు ఏర్పాటు చేస్తున్నారు

ఉగాది మరుసటి దినం 28 తేదీ ఆదివారం సాయంత్రం 4-30 గంటలకు బాల బాలికలు రచయితల గోష్ఠి జరుగుతుంది అందులో పలువురు ప్రముఖ రచయితలు పాల్గొంటారు.

అనంతరం బాలల నాటికలు, జానపదులు, నృత్యములు ప్రదర్శిస్తారు.

బ్యాంక్ రుణాలు దుర్వినియోగానికి 6నెలల కఠినశిక్ష

తిరుపతిగిరి మార్చి 21 [ఎ.ఎన్.ఎస్]

నీరవిమ్మల గ్రామానికి చెందిన బి సత్యనారాయణ జనవ్యక్తికి కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంక్ రుణాలనుదుర్వినియోగం చేసిన నేరంపై తిరుపతిగిరి ఫస్టుక్లాస్ జడ్జి ఏయిల్ మేజిస్ట్రేటు శ్రీ పి వెంకటేశ్వరరావు ఆరునెలల కఠినశిక్ష విధించారు

సముద్ర జలాన్ని మంచినీళ్ళుగా మార్చడానికి ప్రయోగాలు

లండన్, మార్చి 21

సముద్రజలాన్ని మనిషిపీల్చడం పద్ధతిలో మంచినీళ్ళుగా మార్చే యంత్రాలతో ప్రపంచమంతటిలో పెద్ద కేంద్రాన్ని ప్రయోగాత్మకంగా తూర్పు ఇంగ్లండ్ ఇప్స్‌విచ్‌లో నిర్మించనున్నారు ఈ కేంద్రం నిర్మాణానికి సుమారు పౌ 4 మిలియన్ ఖర్చవుతుంది

ఇప్స్‌విచ్‌లో నిర్మించే యంత్రంలోనుంచి ఒక మిలియన్ గాలన్‌ల మంచినీళ్ళు నష్టపోయేసుంది యునైటెడ్ కింగ్‌డమ్ అటమిక్ ఎనర్జీ అథారిటి. సైమన్ జంబ్ నీరింగ్ సంస్థలతో కలసి బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించుతుంది ఈ కేంద్రాన్ని సముద్ర జలం నుంచి ఉప్పు లేని అయిస్సును తయారుచేసే ప్రక్రియను యి కేంద్రంలో రూపొందించుతారు, ఇప్స్‌విచ్ నీటి సమస్యను ఈ కేంద్రం పరిష్కరించుతుంది.

మల్లారెడ్డిగూడెంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటుకై విజ్ఞప్తి

ప్రభుత్వానికి కోదాడు పంచాయతీ సమితి అభ్యర్థన

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూర్ నగర్ మార్చి 21

నల్లగొండజిల్లాలో కోదాడు పంచాయితీ సమితి సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ టి పాపిరెడ్డి అధ్యక్షతన ఇటీవల సమావేశమైనప్పుడు అభివృద్ధిఅధికారి శ్రీమతి నూతనస్వామి ప్రవేశపెట్టిన 11, 60, 600 రూపాయల బడ్జెటును సమితి సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది

కోదాడు పట్టణంలో ఒక ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

ప్రస్తుతం కోదాడు పట్టణంలో నున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంగాక అదనంగా మారుమూల ప్రజలకుఆరోగ్యపరమైన సాయాలు కలుగుటకు వీలుగా సమితి పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

జోగిపేటలో బట్టల పర్రక సంఘం

జోగిపేట, మార్చి 21

జోగిపేటలో బట్టల వర్తకుల సంఘసమావేశం గత గురువారం నాడు జరిగింది ఈక్రిందివారిని నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ శివచెందర్ జైన్ ఉపాధ్యక్షుడు శ్రీ నాందేవురావు తాండే కార్యదర్శి: రంగమనోహర్‌రావు సహాయ కార్యదర్శి: శ్రీ ఆర్. రాందాసి కోశాధికారి: శ్రీ బొడ్డుల శంకరయ్య.

సభ్యులు: శ్రీయుతులు అంబిళిగె ఈశ్వరప్ప, గాజుల సర్పింలు, అద్దేంకి వీరుసంగప్ప.

బాలానందం హాలులో ఉగాది బజారు

హైదరాబాద్, మార్చి 21

ఆంధ్రబాలానంద సంఘం వారు ఈ సంవత్సరపు ఉగాది కార్యక్రమాలు రెండు రోజులు జరుపుతారు

ఈనెల 27 తేది శనివారం వారు నారాయణగూడ బాలానందంహాలులో అందం బజారు పేరుతో జరుగుతాయి. ఉగాది చలువ తోరణం, లక్కిడివ్వు, అదృష్టపుటుట్ట రబ్బరు గుర్రాల పందెము కవులోపిడివ్వు ఉగాది తాంబూలం, కన్నుకి కంకణధారణం మొదలగు వేడుకలు ఏర్పాటు చేస్తున్నారు

ఉగాది మరుసటి దినం 28 తేది ఆదివారం సాయంత్రం 4-30 గంటలకు బాల బాలికలు రచయితల గోష్ఠి జరుగుతుంది అందులో పలువురు ప్రముఖ రచయితలు పాల్గొంటారు.

అనంతరం బాలల నాటికలు, జానపదులు, నృత్యములు ప్రదర్శిస్తారు.

రిపబ్లిక్ పోర్జు కంపెనీ లిమిటెడ్:
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వసంస్థ)
ప్రకటన
కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా 18-1-71 నుండి మూడునెలలవరకుగాను శ్రీ సుశీల్‌కుమార్: ఐ.ఎ.ఎస్‌ను నియమించుటకు అమోదమునకు కంపెనీ లాబోర్డు దరఖాస్తు పంపబడుచున్నదని ఇందుమూలమున కంపెనీవారు తెల్యజేస్తున్నారు.
సెక్రటరీ అండ్ చీఫ్‌ఎక్కౌంట్స్ ఆఫీసర్

రిపబ్లిక్ పోర్జ్ కంపెనీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వసంస్థ)
ప్రకటన
మేనేజింగ్ డైరెక్టర్, వైర్మన్‌గా నిర్వహించుటకు కంపెనీ బోర్డుకు ఇద్దరు నాన్ రోటేషనల్ డైరెక్టర్ల నియమించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారమిచ్చుటకు కంపెనీ అసోసియేషన్ ఆర్టికల్స్‌కు సవరణల అమోదించుటకు కేంద్ర ప్రభుత్వ కంపెనీ లాబోర్డుకు దరఖాస్తు పంపబడుచున్నదని కంపెనీవారు తెల్యజేస్తున్నారు
సెక్రటరీ అండ్ చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసర్

రిపబ్లిక్ పోర్జు కంపెనీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వసంస్థ)
ప్రకటన
ఇంతకు పూర్వంవున్న మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ హైదరీ కాలపునిబద్ధత దిగువపేర్కొన్న కారణాలకు కంపెనీ లాబోర్డుకు పైనపేర్కొన్న కంపెనీవారు దరఖాస్తు పంపియున్నారని ఇందుమూలమున తెల్యజేయనైనది
1 1969-69 సంవత్సరానికి వైస్ ప్రెసిడెంట్ ఇమ్ రెస్పు.
2 నిజామాబాగ్ హామీ మెనేజరీ: మాలి. బాలమన నియమించుట.
3 45 రోజులకుఎరను సేకరుటకు లొక్కం చల్లించు.
4. ఆఫీసునుండి ఇంటికి మరియు తిరుగు ప్రయాణమునకు ఉచిత రవాణా ఏర్పాటు.
సెక్రటరీ అండ్ చీఫ్ ఎక్కౌంట్స్ ఆఫీసర్

తెలంగాణ స్పిన్నింగ్ అండ్ వీవింగ్‌మిల్స్ లిమిటెడ్
రజిష్టర్డు ఆఫీసు: 8-5-820, హైదర్‌గూడ,
హైదరాబాద్-1
కంపెనీల 1956చట్టం 640బి సెక్షన్ ప్రకారంనోటీసు
డైరెక్టర్లు 6-1-1971 తేదిన జరిపిన సమావేశంలో అమోదించిన తీర్మానం ప్రకారం 6-1-1971 నుండి 5 సంవత్సరాలకాలం కంపెనీకి శ్రీ ఈశ్వర్‌లాల్ పట్వారి మరియు శ్రీ రామ్‌గోపాల్ పట్వారీలు కలిగివున్న ఒక డైరెక్టర్ కమిటిని నియమించుటకుగాను కేంద్ర ప్రభుత్వామోదమునకు కంపెనీల 1956 చట్టం 269 సెక్షన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పంపబడుచున్నదని ఇందుమూలమున తెల్యజేయడమైనది పదవీ దరఖాస్తు పనిరోజుల్లో ఆఫీసు సమయాల్లో కంపెనీ రిజిష్టరు కార్యాలయంలో తనిఖీ చేసుకొనుటకు వుంచనైనది
బోర్డు ఆదేశమునకు
(సం) రామ్‌గోపాల్ పట్వారి
డైరెక్టర్
(అర్-4876)
స్థలం: హైదరాబాద్
తేది: 19-3-71

వాడకం సరుకుల ధరల సూచి

న్యూఢిల్లీ, మార్చి 21

అఖిలభారత సగటు వాడకం సరుకుల ధరలసూచి 1971 జనవరిలో (1961లో నూరు పాయింట్లు ప్రాతిపదికగా తీసుకొంటే) 184 పాయింట్లకు పెరిగింది. 1971 జనవరిలో ఈ సూచి 1949లో నూరు పాయింట్ల ప్రాతిపదికగా తీసుకొంటే ఎ 224 పాయింట్లకు పెరిగినట్లు తెలుస్తున్నది

రాజేంద్రనగర్‌లో రైతుల శిక్షణ కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 21

ట్రాక్టర్లు, అధునిక వ్యవసాయ యంత్రాలు గల రైతులకు సాంకేతిక విద్యాలతో శిక్షణ యిచ్చే కార్యక్రమానికి రాజేంద్రనగర్‌లోని రైతుల శిక్షణ కేంద్రంలో వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ టి రంగారెడ్డి పారంభోత్సవంచేసారు వ్యవసాయ ఉత్పత్తులను అధికం చేయడంలో వ్యవసాయ యంత్రపరికరాలను అధికంగా వినియోగించాలని రైతులకు ఉద్బోధించారు

వ్యవసాయనిర్వహణను పరింత పటిష్టవంతంగాను, లాభదాయకంగాను చేయడానికి వీలుగా పంటకోతలు, నూర్పిడి యంత్రాలను ఏర్పాటు చేయాలని కార్పొరేషన్ నిర్ణయించిందని అయన పేర్కొన్నారు ఉత్పత్తి ఖర్చును తగ్గించడానికి వీలుగా ట్రాక్టర్లతో నిర్వహించే యంత్రాలవేగాన ఎదులో నిర్వహించబడే అధునిక వ్యవసాయ పరికరాలను కూడ రైతులకు లాభించేవిధంగా ప్రవేశపెట్టాలని అయన అన్నారు.

ఉత్సవానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ దేశానికి గరిష్ఠ స్థాయిలో ప్రయోజనం సిద్ధించేవిధంగా వ్యవసాయ శాఖ, రైతులు సన్నిహిత సహకారంతో కృషిచేయాలని అన్నారు ట్రాక్టర్లు తత్సంబంధమైన యితర యంత్ర పరికరాల నిర్వహణలో రైతులకు శిక్షణ యిత్వాల్సిన అవసరాన్నిగూర్చి అయన నొక్కి చెప్పారు తాను పొందిన పేటెంటును తోటి రైతులకు అందజేయాలని అయన శిక్షణపొందిన రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

మంగళవారం
23-3-1971

హైదరాబాద్-వి

405.4 మీ (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)
ఉ॥ 6.25 నుండి 7-45 వరకు
42.02 మీ (7140 కిలోసై
ఉ॥ 8-00 నుండి 9 30 వరకు
42 02 మీ (7140 కిలోసై
ఉ॥ 9-45 నుండి సా॥ 4-15 వరకు
62.50 మీ (4800 కిలో సై)
సా॥ 5-55 నుండి రా॥ 10-35 వరకు

ఉ॥ 6-00 వందేమాతరం 6-10 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 6-40 సూర్యముఖావళి 6-50 సుతిమాల 7-00 తెలుగులో వార్తలు 7-15 చిత్రసీమ 7-30 వి. ఎస్ అనంతరావు:ఉ॥ 8-00హిందీలో వార్తలు 8-15 అంగ్లములో వార్తలు 8-30 విజయవాడ వలె 9-00 జాతావరణ మూచన, ప్రసార సమాప్తి

మ॥ 12-05 చిత్రసీమ 12-20 హిందీ పాఠం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పనితాబాజీ(విజయవాడనుండిరిలే) 1-30 అంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 జాతావరణ మూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 అంతోనీ మాత్యూస్ పయొలిన్ 5-55 ప్రసార విశేషాలు 6-00 అంగములో వార్తలు 6-05 పాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం 6-30 గ

క్రీడాభూమి

ఉత్తర ఐర్లాండ్ ప్రధాని రాజీనామా

లిస్బర్న్, ఉత్తర ఐర్లాండ్, మార్చి 21 (ఎ పి)

ఉత్తర ఐర్లాండ్ ప్రధాని పెటర్ తీ. రీజెన్టర్ కార్క్ తన పదవికి రాజీనామా ఇస్తున్నట్టు నిన్నరాత్రి ప్రకటించారు. ఆయన వయస్సు 48సం॥ పిత్రార్జితం అయిన తాన్ వదలివేసి ఇంతవరకు ప్రకటించలేదు.

అధికారంలో ఉన్న యూనియనిస్ట్ పార్టీలోని పొలిటికల్ మితవాద వర్గాల ఒత్తిడికి తట్టుకోలేక అయిన తన పదవికి రాజీనామా ఇచ్చారు.

ప్రతిపక్షమైన రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలు సాగిస్తున్న పౌరహక్కుల ఉద్యమాన్ని అణచివేసేందుకు కఠినమైన చర్యలను గైకొనాలని పొలిటికల్ మితవాదులు ఒత్తిడి చేసినవి.

ఉత్తర, దక్షిణ ఐర్లాండు దేశాలను ఏకీకరణ లోపలనే ఆదర్శాలతో రిపబ్లికన్ పార్టీ ఆందోళన సాగిస్తున్నది.

అభివృద్ధి శాఖామంత్రి బ్రియాన్ పాక్సర్ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్టు అత్యంత వర్గాల ద్వారా తెలిసినది. యూనియనిస్ట్ నాయకత్వానికి రెండేళ్ల క్రితం శ్రీ కార్క్‌తో జరిగిన పోటీలో ఓటు తేడాతో శ్రీ పాక్సర్ ఓడిపోయారు.

కొలంబ్రాసిగా ఎవరువచ్చినా శ్రీ కార్క్ ఇంతవరకు అవలంబించిన సంస్కరణ విధానాలను అవలంబించే పొలిటికల్-కార్యకర్తకి ఉదయవరాలమధ్యపాలనస్థానాన్ని సాధించవలసి ఉంటుందని బెల్‌ఫాస్ట్ ప్రధాని హీత్ కార్యాలయంనుండి జారీచేసిన ప్రకటనలో తెలిపారు.

పొలిటికల్ మితవాదులందు దరుకు తనాన్ని ఎదుర్కొనడానికి బ్రిటన్ ఇక్కడ తిరిగి ప్రత్యక్షపాలన ప్రవేశపెట్టవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

నీగ్రోయువకునికాల్చివేత

పట్ల నిరసనగా దౌర్జన్య చర్యలు

వెస్టపాయింట్, మార్చి 21 [ఎ పి.]

పోలీసులు నిన్న ఒక 17 సంవత్సరాల వయసుగల నీగ్రో యువకుడు పెర్మన్‌ను కాల్చి చంపడంపట్ల నిరసనగా అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో గల వెస్టపాయింట్ పట్టణంలో నిన్న నీగ్రోలు అనేకచోట్ల కిటికీలు అద్దాలు పగలగొట్టారు.

మొదటి ఇన్నింగ్స్‌లో ఇండియా 1 వికెట్టుకు 114 పరుగులు

బోర్డా, మార్చి 21 (ఎ పి ఫీ టి ఐ)

భారత వెస్టిండీస్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్టు పోటీలో నిన్న రెండవ రోజున సాయంత్రం ఆట ఆపివేసే సమయానికి భారతజట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 1 వికెట్టు నష్టానికి 114 పరుగులుచేసింది.

అంతకు ముందు వెస్టిండీస్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 361 పరుగులు అలౌట్ అయింది.

మొన్నిసాయంత్రం ఆటఆపివేసే సమయానికి అరు వికెట్లకు 224 పరుగులు తనిన వెస్టిండీస్ జట్టు నిన్న బ్యాటింగ్ మొదలు ప్రారంభించి వెంటవెంటనే వికెట్లు కోల్పోయింది.

అయితే 8 వికెట్లకు 361 పరుగులు చేసిన వెస్టిండీస్‌ట్టును వికెట్‌కీపర్ లెవిస్ స్పిన్‌బౌలర్ గిబ్స్ పరాజయ పరిశ్రమకి కాపాడారు. లెవిస్ 61పరుగులు, గిబ్స్ 26 పరుగులు తీశారు.

భారత జట్టులో మన్‌కడ్ 40పరుగులు చేసారు. ఆట ముగిసే సమయానికి గవాస్కర్ 48 పరుగులతోను కెప్టెన్ పటౌడీ 16 పరుగులతోను బ్యాటింగ్‌లో ఉన్నారు.

స్కోరు వివరాలు:

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: కాలీ బి వెంకటరామన్ 41, కిర్టన్ సి ఎస్ కడ్ బి దుర్రాని 41, కిన్స్టన్ సి ఎస్ మూర్ బి బేడి 25, లాయిడ్ రనవుట్ 60, డేవిస్ ఎల్ బి డబ్లు సోల్కర్ 34, సోబర్స్ సి వెంకటరామన్ బి బేడి 9, డేవిస్ నటౌట్ 81, లోయిస్ సి గవాస్కర్ బి వెంకటరామన్ 9, విలింగ్‌టన్ సి. బేడి బి వెంకటరామన్ 5, గిబ్స్ రనవుట్ 26, నోరిగా రనవుట్ 9, ఎక్స్‌ట్రాలు 28, మొత్తం 361.

వికెట్ల పతనం: 1-78, 2-119, 3-186, 4-28, 5-226, 6-281, 7-246, 8-266, 9-340

ఇండియా తొలింగ్:

అజిత్ అలీ: 18-2-5-42-0

సోల్కర్: 17-3-34-1

వెంకట రామన్: 59-14-126-3

బేడి: 55-18-85-2

దురాని: 14-3-51-1

భారతజట్టు మొదటి ఇన్నింగ్స్:

మన్‌కడ్ బి సోబర్స్ 40, గవాస్కర్ నాటౌట్ 48, వాడేకర్ నాటౌట్ 16, ఎక్స్‌ట్రాలు 10, మొత్తం ఒక వికెట్టుకు 114.

వికెట్ పతనం: 1-72.

లంచ్ స్కోరు

నేడు మూడవ రోజు లంచ్ సమయానికి ఇండియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది.

వెస్టిండీస్ బ్యాటింగ్

బోయిస్	4-1-14-0
విలింగ్ టన్	5-1-21-0
గిబ్స్	7-3-16-0
నోరిగా	10-0-36-1
సోబర్స్	8-4-18-0

కామన్వెల్త్ టేబుల్ టెన్నిస్ పోటీలో ఆస్ట్రేలియాపై ఇండియా గెలుపు

సింగపూర్, మార్చి 21, రాయిటర్.

కామన్వెల్త్ టేబుల్ టెన్నిస్ పురుషుల ఛాంపియన్‌షిప్ పోటీలో ఇండియా ఆస్ట్రేలియాను 5-3 గేముల తేడాతో ఓడించింది.

భారత దేశం ఇంత వరకు పాల్గొన్న 4 పోటీలలోను మూడింటినిగెల్చుకున్నది.

మొదటి ఇన్నింగ్స్‌లో బెంగాల్‌పై బొంబాయి ఆధిక్యత

కలకత్తా, మార్చి 21 [పి టి ఐ యు ఎన్ ఐ]

బొంబాయి-బెంగాల్ ఆటమధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ సెమీ ఫైనల్స్‌లో నేడు మూడవరోజున ఆట ఆపివేసే సమయానికి బెంగాల్ పాలో ఆన్ అయి తన రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్టుకు 46 పరుగులు చేసింది.

అంతకుముందు బెంగాల్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 166 పరుగులకే ఆలౌట్ అయింది. పొదార్ 47పరుగులు చేసారు. గోస్వామి 34 పరుగులు చేసి అవుట్ కాలేదు.

బెంగాల్ రెండవ ఇన్నింగ్స్‌లో దేవి ముఖర్జీ 14 పరుగులతో అవుటయ్యారు. పొదార్ 31 పరుగులుచేసి అవుట్ కాలేదు.

బొంబాయి మొదటిఇన్నింగ్స్‌లో 459 పరుగులు చేసింది.

రెండవ ఇన్నింగ్స్‌లో మహారాష్ట్ర 8 వికెట్లకు 315 పరుగులు

పూనా, మార్చి 21 [యు ఎన్ ఐ పి టి ఐ]

పేనూరు-మహారాష్ట్ర జట్టుమధ్య జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆట నిరాటంకంగా ఉంటే నూరు పరుగులు తీస్తున్నాయి.

మొదటి ఇన్నింగ్స్‌లో పేనూరుజట్టు 29 పరుగులు తక్కువ చేసిన మహారాష్ట్ర జట్టు నేడు తన రెండవ ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 315 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

విజయ పాదనికి 287 పరుగులు చేయవలసి ఉన్న పేనూరు జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్టు నష్టపోకుండా 13 పరుగులు చేసింది.

ఆర్టిలరీ సెంటర్‌పై హైదరాబాద్ పోలీసు జట్టు విజయం

కొటాయం, మార్చి 21 [యు ఎన్ ఐ]

ఇక్కడ జరుగుతున్న వి. మ్మెన్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ పోలీసు జట్టు ఆర్టిలరీ సెంటర్ [హైదరాబాద్]ను 2 [గోలుతో ఓడించింది.

ఆట విరామ సమయానికి ఉభయ జట్లు సమాన ఉత్కంఠతతో ఉన్నాయి.

ఆట రెండవ భాగంలో విస్తృత పోటీ నగరక్ రెడ్ ఎక్స్‌ట్రిమిస్టుడి గోలు సాధించారు.

నేడు రాష్ట్రంలో ఆకాశవాణి కేంద్రాలనుండి వాణిజ్య ప్రకటనలు ప్రారంభం

న్యూఢిల్లి, మార్చి 21 (యు.ఎన్ ఐ)

ఆకాశవాణి వాణిజ్య ప్రకటనల హైదరాబాద్, విజయవాడలనుండి కూడా విస్తరిస్తున్నాయి.

వివిధభారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న 28 ఆకాశవాణి స్టేషన్లలోను ఈ ఏర్పాటువల్ల మొత్తం 18 స్టేషన్లలో వాణిజ్య ప్రకటనల సౌకర్యం ఉంటుంది.

హైదరాబాద్, విజయవాడల నుండి ఉపకేంద్రాలు ప్రసారమయ్యే ఈ వాణిజ్య ప్రకటనల నిర్వహణకు రాష్ట్ర గవర్నరు శ్రీ బందూలాయిదేశాయి ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాదు నుండి 40 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్న ప్రాంతాలకూ విజయవాడ నుండి 32 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్న ప్రాంతాలకూ ఈవాణిజ్య ప్రకటనలు స్పష్టంగా వినబడతాయని ఈరెండు కేంద్రాల ద్వారా మొత్తం 23 లక్షల రూపాయలు ఈ వాణిజ్య ప్రకటనలు వినగల్గుతారని ఈనందర్భంగా వెల్లువడిన ప్రకటన తెలియజేసింది.

ఆకాశవాణి ద్వారావాణిజ్య ప్రకటనలు చేసే ఏర్పాటు ప్రథమంగా 1967 నవంబరులో బొంబాయి, పూనా నాగపూర్ కేంద్రాలలో ప్రవేశపెట్టారు ఈ అవకాశాన్ని 1968 అక్టోబరులో కలకత్తా 1969 ఏప్రిల్‌లో రత్లి మద్రాస్ కేంద్రాలకూ విస్తరింపజేశారు.

అటుతర్వాత చండీగఢ్, జలంధర్, బెంగళూరు, ధార్వార్ అహమ్మదాబాద్ రాజకోట్ కాన్పూర్, లక్నో, అల్లాబాదు, కేంద్రాలలో కూడా ఈ సౌకర్యం విస్తరింపజేశారు.

1967-68 సంవత్సరంలో వాణిజ్య ప్రకటనవల 19 లక్షల ఆదాయం లభించగా ఈ ఆర్థిక సంవత్సరాంతం వరకూ అనగా ఈనెల 31వ తేదీవరకు 8 కోట్లు 16 లక్షల ఆదాయం ఉంటుందని అధికారులువెల్లడించారు.

వచ్చే ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య ప్రకటనలకు అవకాశం కలిగిన 18 కేంద్రాల ద్వారా మొత్తం 7కోట్ల 56 లక్షల ఆదాయం ఉంటుందని కూడా అధికారులు అంచనా వేశారు.

రేపటి నుండి హైదరాబాద్ విజయవాడ కేంద్రాలనుండి వెలువడే వాణిజ్య ప్రకటనలను హైదరాబాద్ కేంద్రం నుండి 245 కి లో మీ టర్లు అనగా 1220 కిలోమీటర్లవరకూ విజయవాడ 1500 కిలో మీటర్లవరకూ ప్రతిరోజు ఉదయం 7.00 గంటలనుండి 9.30గంటలవరకు 10.15 గంటలనుండి 12.30 గంటల వరకు మధ్యాహ్నం 2.00 గంటలనుండి 5.30 గంటలవరకు సాయంత్రం 6.30 గంటల నుండి 10.40 గంటల వరకు శనివారాలలో రాత్రి 11.10 గంటల వరకు ఈవాణిజ్య ప్రకటనలను వినవచ్చు.

'మతోన్మాద పార్టీలతో పొత్తు, ఇండిపెండెంట్లకు సమర్థన తగదు'

విధాన సభ అర్ధాంతర ఎన్నికల విధానంపై నగర కాంగ్రెస్ కమిటీ తీర్మానం

హైదరాబాద్, మార్చి 21 (పి. టి ఐ)

రాష్ట్రవిధాన సభకు జరిగే అర్ధాంతర ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌మతోన్మాద పార్టీలతో, అభివృద్ధి నిరోధక పార్టీలతో పొత్తుకుదుర్చుకోవడంగాని, ఇండిపెండెంట్ల సహకారాన్ని బలపరచటంగాని తగదని నగర కాంగ్రెస్ కమిటి కార్యవర్గం నిన్నరాత్రి నిర్ణయానికి వచ్చింది.

నగరంలోని వివిధవార్డు కాంగ్రెస్ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు కూడానిన్నటి సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు.

నగర కాంగ్రెస్ కమిటి సమావేశానికి శ్రీ ఎం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ప్రధాని ప్రవచించిన సోషలిస్టు సెక్యులరిస్టు విధానాలు ఆధారంగా ఎన్నికలలో పోటీచేసి అధికారాన్ని గెలుపొందడానికి ఇప్పుడు మంచి అవకాశాలున్నాయని వాతావరణం అనుకూలంగా ఉందని సమావేశంలో అందరు అభిప్రాయపడినట్లు ఆయన తెలిపారు.

కార్యకర్తలు తమతమ ప్రాంతాలలో మురికివాడల సమస్యలను పరిష్కరించవలెనని, శుద్ధపరిపాలనాలని, పారదర్శకత్వాన్ని ఇతోధికంగా కల్పించాలని నగరకాంగ్రెస్ కమిటి ఉద్బోధించినది.

కరవుపీడిత ప్రాంతాలలో వచ్చిన వరదలలో నష్టపోయిన బాధితులకు సహాయం అందజేయటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారు.

లోక్‌సభకు జరిగిన అర్ధాంతర ఎన్నికల ఫలితాలను సమీక్షించారు పార్టీ సిద్ధాంతాల్ని సురక్షితంగా పద్దతిలో ప్రచారం చేయాలనికూడా నిర్ణయించారు.

చేపలు పట్టే పడవల నిర్మాణానికి సబ్సిడీ

న్యూఢిల్లి, మార్చి 21

దేశవాళీ పద్ధతుల్లో చేపలు పట్టటానికి ఉపయోగించే పడవల నిర్మాణానికై ఎంతనిధి ఇవ్వటం అవసరమో నిర్ణయించేందుకై ప్రభుత్వం ఒక అడ్‌హాక్ కమిటిని ఏర్పాటు చేసింది.

కేంద్ర వ్యవసాయ శాఖా, రవాణా శాఖ అనుసరాల ఉత్పత్తి, పారిశ్రామికాభివృద్ధి పాంతికాభివృద్ధి శాఖల నుండి ముగ్గురు అధికారులు సభ్యులుగల కమిటి ఈ సబ్సిడీని నిర్ణయిస్తుంది.

హంగెరి - భారత వాణిజ్య నౌకా సర్వీసు

బొంబాయి, మార్చి 21 (పి టి ఐ)

హంగెరి వాణిజ్య నౌక "హంగరియా" నేడు బొంబాయి రేవుకు రావడంతో భారత హంగెరి దేశాల మధ్య నౌకా సర్వీసు ప్రారంభమైంది.

ఆరు వేల టన్నుల ఈ నౌక క్యాప్టెన్ ఐ ఎర్లిని భారత దేశానికి ఉక్కును తీసుకొనివచ్చింది. హంగెరి వాణిజ్య కమిషనర్ ఎల్ జార్జల్ ఈ నౌకకు స్వాగతం చెప్పారు.

ఢాకాకు పాకిస్తాన్ సైనికుల తరలింపు

(1వ పేజీ తరువాయి)

శ్రీ ముజిబుర్‌రహమాన్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగిస్తే బంగ్లాదేశ్‌కు దేశం మొత్తం 750 లక్షలమంది ప్రజలకు ప్రసంగాలని వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లిలోని పాకిస్తాన్ హైకమిషనర్ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటనపట్ల నిరసన లేఖను మన్నవత్కిస్థానికి అందజేసిన సంగతి పాఠకులకు తెలిసినదే.

పరిష్కార కృషికి జోర్డాన్ సంసిద్ధత

పాకిస్తాన్ ప్రజానీకం శేయస్సుకు అనుకూలంగా వనుతం పాకిస్తాన్‌లో ఏర్పడిన పరిస్థితిపట్టనుకొలంగించడంలో యథాశక్తి సహకరించగలనని జోర్డాన రాజు హుసేన్ ప్రకటించారు పాక ప్రజల శేయస్సు కూ ముసిం ప్రపంచ శేయస్సుకి అవినాభావ సంబంధం ఉన్నదని ఆయన అన్నారు.

చిరకాలం చర్యలు కొనసాగడం అనంతవం

పన్న యాహ్యాఖాన్‌తో చర్చలు కొనసాగించిన అనంతరం ప్రకటనలో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ రహమాన్ సోమవారంనాడు షేక్ ముజిబుర్‌రహమాన్ యాహ్యాఖాన్‌తో సమావేశం అవుతున్నట్లు అయి శేఖరా గుదీర్ఘకాలం చర్చలు కొనసాగడం సంభవంకాక పోవచ్చునని లక్ష్యపూర్వకని ఐరోపదేశాలు బంగాలీల ప్రజల ఉద్యమాన్ని కొనసాగించవలసినదేనని ప్రకటించారు.

బియ్యం రవాణాపై నిర్బంధం

పశ్చిమ పాకిస్తాన్‌నుండి తూర్పు పాకిస్తాన్‌కు బియ్యం రవాణాపై పాకిస్తాన్ ప్రభుత్వం నిర్బంధం విధించినది అంగీకారం బియ్యం నిలువచేస్తున్నందుకు పాకిస్తాన్ బియ్యదాన్యాల ప్రభుత్వం నిర్ణయించినది.

ఉపరియన్ని విమర్శనూ చేసినది అవామీ పార్టీ నాయకుడు మౌలానా అబుల్ హమీద్‌ఖాన్ భాషాని తుర్కుపాలనను అధారపరచినది ఉందువల్ల పరంత ప్రజలు కలిగలదని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రేషనింగు విధింపు అవసరమని తదితర చర్యలను తీసుకొనవలసినదిగా అయన షేక్ ముజిబుర్‌రహమాన్‌ని సూచించారు.

ఫుట్బాల్ ఛాంపియన్

గౌహతి, మార్చి 21 (పి టి ఐ)

పశ్చిమ పాకిస్తానీలని పీఫుల్ ప్రాంత నాయకుడు ఎం.ఎ భుట్టో నేడు పాయింట్ కంటే ముందే రాజా తేరనట్టు రాజధాని కేంద్రం ప్రకటించింది.

అయన వెంట 12 మంది సంబంధాలు ఉన్నారు.

తూర్పు పాకిస్తాన్ రాజధానిలో జాతీయ సమస్యలపై చర్చలు సాగిస్తున్నట్టు భుట్టో విలేకరులకు అన్నారు.

"తుదిలోను సంతకాలు పెడతాను" విధానాలు లేకుండా ఒప్పందాలు మంచి యివ్వలేవు గతంలో రాజా పిదలలో ఉంటేగింపు జరిపిన కారణంగా భుట్టో రాజ్యాంగపరిస్థితి తీవ్ర నియమాలు ఏర్పరచారు తేలారు

భుట్టో నేడు పాయింట్ [పెసిడెంట్ యాహ్యాఖాన్‌ను కలుసుకున్నారని రాజధాని కేంద్రం ప్రకటించినది.

సి. పి. ఐ. పార్లమెంటరీ పార్టీనాయకుడుగా ఇంద్రజిత్ గుప్త ఎన్నిక

న్యూఢిల్లి, మార్చి 21 (యు ఎన్.ఐ)

లోక్‌సభలో సీపీఐ కమ్యూనిస్టుపార్టీ గ్రూపు నాయకుడుగా శ్రీ ఇంద్రజిత్‌గుప్త నేడు ఎన్నికైనారు.

తమిళనాడు నుండి లోక్‌సభకు ఎన్నికైన శ్రీ ఎమ్ కల్యాణ సుందరమ్ వరలా పొండే 28మంది సభ్యులున్న పార్లమెంటరీపార్టీ డిప్యూటీ నాయకులుగా ఎన్నికైనారు.

శ్రీ బిషాక్ కలాలి శ్రీ రామావతార్ శాస్త్రి విప్‌లుగానూ, శ్రీ లోకేంద్ర యూ కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

తుపాను సందర్భంలో కోస్తాలో రక్షణ చర్యలకై పథకం

న్యూఢిల్లి, మార్చి 21

ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా ప్రాంతంలో తుపానులను ఎదుర్కొనడానికి ఒక పథకాన్ని రూపొందించారు.

తుపాను వచ్చే సూచనలు గమనించగానే ఈ విషయం అన్ని ప్రాంతాలకు తెలియజేసేలా సమాచార ప్రసారాలను ప్రజలను తరలించడానికై జిల్లా అధికారి, సమితి గ్రామ స్థాయిలో శాశ్వత ప్రాతిపదికపై కమిటీలు నియమించాలని నిర్ణయించారు.

కోస్తా ప్రాంతంలో ఏ ప్రాంతంలో తుపాను పరదలు వచ్చే సూచన ముందు తెలిసినా ఆ ప్రాంతంలోని ప్రజలను పశువులను సురక్షితంగా తరలించడానికి గైకొనవలసిన చర్యలను ఈ కమిటీలు ప్రజలకు తెలియజేస్తాయి.

ఈ సందర్భంలో గైకొనవలసిన చర్యలను వివరిస్తూ పత్రికలు, పత్రికా సాధనాలు పోస్టర్లు, కరపత్రాలు రూపొందించారు.

ఎయిర్‌లైన్స్ సిబ్బంది నాయకులపై చర్య

న్యూఢిల్లి, మార్చి 21 [యు ఎన్ ఐ]

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది సంఘం నాయకులలో ఒకరైన ఎస్ నుందరాన్ని ఉద్యోగం నుండి తొలగించడానికి నిర్ణయించుకున్నారు.

పనిలో ఆటంకం కలిగించేందుకు ప్రయత్నించినందుకు బాంబు రోజులలో సమీపానికి తప్పుకోనవని ఎయిర్‌లైన్స్ వారు సంతాయిపి పోలీసు ఉన్నారు శ్రీ సుందరం ఎయిర్ కార్పొరేషన్ ఉద్యోగుల సంఘం పాలకీయ కార్యదర్శి సభ్యులని సంఘాలవారు దూర్పు ఏకారణాన్ని అంతోళనను పాల్గొంటలేదని ఆరోపించారు. ఎయిర్‌లైన్స్ వారు అంతరంగికి దర్యాప్తును ఎదుర్కొన్నారు. ఈ ఆందోళన సంబంధించి మొత్తం 71 మంది యూనియన్ నాయకులను వారి ఉద్యోగాల నుండి తొలగించారు.

మధ్యప్రదేశ్ విధాన సభలో గలభా

ప్రేక్షకుల గ్యాలరీ నుండి కరపత్రాలు విసిరిన సంఘటన

భోపాల్, మార్చి 21 (పి.టి ఐ)

మధ్యప్రదేశ్ విధానసభ సమావేశం జరగుతుండగా నిన్న ప్రేక్షకుల గ్యాలరీ నుండి ఇద్దరు వ్యక్తులు "మాకు న్యాయం కావాలి, మా కోరికలు తీర్చండి" అంటూ కేకలు వేసినందువల్ల సభా కార్యక్రమాలకు రెండు సార్లు అంతరాయం కలిగింది.

అంతర్జాతి పారిశ్రమిక సిబ్బందిచే సభ తీసుకున్నారు

ప్రేక్షకుల గ్యాలరీ నుండి సభలో కరపత్రాలను కూడా విసిరారు. ప్రభుత్వసిబ్బందిలో ఉన్న కుటుంబాలకు ఎస్ బి ఎస్ కార్డులతో సమాన సౌకర్యాలు కల్పించాలని వేతనాలు పెంచాలని తదితర వ్యక్తులలో పేర్కొన్నారు.

సభాధ్యక్షులు కమిటీ నివేదిక వ్యాయ శాఖ మంత్రి సభలో ప్రవేశపెట్టిన తీర్మానము మేరకు అకస్మాత్తుగా ప్రజల సభా సమావేశాలు పూర్తయే వరకు వాయిదా వేశారు

మేఘాలయకు పూర్తి రాష్ట్రహోదా త్రిచ్చేటలు ఏప్రిల్ ఆఖరుకు సిద్ధం

షిలాంగ్, మార్చి 21 [యు ఎన్ ఐ]

"మేఘాలయ" కు పూర్తి రాష్ట్ర హోదా కలిగిన ఐదవ రాష్ట్రంగా ఏప్రిల్ 2న ఏర్పాటుకు సిద్ధమవుతుందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రకటించినట్లు సీనియర్ అధికారి తెలిపారు.

ఈ విధంగా ఏప్రిల్ 2న రాష్ట్రానికి 15 మంది సభ్యులుగల విధాన సభ ఏర్పాటు చేసారు.

ప్రస్తుతం విధానసభ సభ్యులసంఖ్య 43.

ఉగాది పండుగకు

అధిక శ్రేణిలో కొత్త నమూనాలు వచ్చాయి.

చీరెలు-సూటింగులు-షర్టింగులు-డ్రెస్ వస్త్రాలు

స్కూలు యూనిఫారములు:-

కుంచెల్

బిస్నీ వస్త్రాల రిటేల్ షోరూమ్

రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

(H.A.)

పండుగ కొనుగోళ్ళకు

ఆధునిక నమూనాలు ఇప్పుడే వచ్చాయి!

బాంబే డైయింగ్

సూటింగులు-షర్టింగులు-చీరెలు డ్రెస్ వస్త్రాలు

పర్చేసింగ్ క్లాత్:-

విక్రయించండి:

మిలన్

బాంబే డైయింగ్ రిటేల్ షోరూమ్

ఓపీర్ బాగ్: హైదరాబాద్

(H.A.)

మోడి ఫాబ్రిక్స్

మా ప్రత్యేక జపానీ నైలెక్స్ చీరెలు

అధిక శ్రేణిలోవున్న టెరిన్, టెరికాట్ సూటింగులు షర్టింగులు, చీరెలు, డ్రెస్ వస్త్రాలు ప్రత్యేకత గాంచినవి

జంటనగరాలలో లభిస్తాయి

మా వద్దకు విచ్చేయండి

మోడి ఫాబ్రిక్

రిటేల్ షోరూమ్

ప్రొప్రయిటర్ మోడి స్పిన్నింగ్ వీవింగ్ మిల్స్ లిమిటెడ్

మోడినగర్ ఓపీర్ బాగ్ హైదరాబాద్. ఫోన్: 56666

(H.A.)

"ఒక్కొక్కప్పుడు మన వత్తిడి జాస్తి అయి విపరీతంగా తలనొప్పి వస్తోంది"

అంటారు బొంబాయిలో అనేకమంది వినిన్‌టైన్

తలనొప్పా? సత్వర నివారణకు అనాసిన్ తీసుకోండి

బలీయమైనది వెధల కొరకు-సురక్షితమైనది పిల్లల కొరకు

అనాసిన్ బలీయమైనది-ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు విపారసు చేసే బాధా నివారక పదార్థాలు ఎక్కువగా కలిగి యున్నది. అనాసిన్ సురక్షితమైనది-ఇది డాక్టరు ఇచ్చే ప్రిస్క్రిప్షన్‌లాంటి మందులు కలియక. అనాసిన్-తలనొప్పి, జలుబులు, ఫ్లూ, పరుగొప్పి, వంటి నొప్పి, కండరాల నొప్పులకు, తీసుకోండి.

బలీయమై, సురక్షితమైన

అనాసిన్

భారత దేశంలో అధిక జనాదరణ పొందిన బాధానివారిణి

6 విభాగాలగ విపిలేస్తుంది

Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

ఏమా వృద్ధి? ఏమా వింత?

క్రొత్త జయంట్ సైజు ఇన్‌క్రిమిన్ సిరప్



ఇన్‌క్రిమిన్ టానిక్

మీ బిడ్డకు ఎదిగేందుకు ఆకలిని కలిగిస్తుంది

వెం రోజులకు సైగా సరిపోయే ఇన్‌క్రిమిన్ సిరప్ ఇప్పుడు రు. 12.99 కే లభిస్తున్నది। మీ పిల్లల కోసం 175 మి. లీ. క్రొత్త జయంట్ సైజు బాటిల్ కొన్నారా?—ఎప్పటి కన్న పెద్ద లాభకరం కేవలం

ఇన్‌క్రిమిన్ టానిక్ మీకంటే అధిక ఆహారమును అధిక పెరుగుదలగా మార్చుతుంది. మన ఆహారంలో మామూలుగా లోపించే ఒక ముఖ్యమైన అమినో ఎసిడ్‌తో ఇది బలవర్ధకం చేయబడుటయే ఇందుకు కారణం. పెరిగే తీరులో మీ పిల్లలకు ఇన్‌క్రిమిన్ టానిక్ ఇవ్వండి. వారు ఎంత సేపూ ఉత్సాహంగా పెరుగుతూ గమనించండి. పసి పిల్లలకు ఇన్‌క్రిమిన్ డ్రాప్స్. పెద్ద పిల్లలకు ఇన్‌క్రిమిన్ సిరప్.

తర అన్నియు ఎక్కువగా వుంటమంలో సహా.

Lederle అన్ని మందుల షాపులలోనూ లభించుచున్నవి ఇన్‌క్రిమిన్ తయారు చేయువారు లెడర్లీ— అంతర్జాతీయంగా సమ్మతమైన పేరు. లెడర్లీ లిమిటెడ్ సయానమిడ్ ఇండియా లిమిటెడ్. 254/3 2. డా. ఆ. విదెంట్ రోడ్. బొంబాయి.25 అమెరికన్ సయానమిడ్ కంపెనీ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

INC. 16-95 TL

ఓటమి వేదాంతం

(శివ పేజీ తరువాయి)

ఆలోచిస్తూవుంటాను. అవాయ మేకగు దనిసామాన్యత ఏలాగూ నుంచివచ్చాడని గదెలు ఏలాగూ లభించినవని. ఒక వేళ లభించినప్పటికీ మన అదర్శవాదపంతా అంతరించి పోగలదనీ విశ్వసించినవాళ్ళు అనేక మంది గయా ప్రత్యక్షయితే ఈ లిక్కను మొదటినుండి గమనించినవారు కార్యక్రమాలకు పూనుకొనేవారు ఎక్కువ మంది నుండిద్దులేనట్లయితే చివరికి గదె కూడా లభించవచ్చు. విజయం కూడా కలుగవచ్చు. మొదటి ప్రయత్నంలో కాకపోయినా, రెండవ ప్రయత్నంలోనో ఎవ్వరో ఒకవ్యక్తి విజయం సంపాదించవచ్చు. అలాంటప్పుడు జనాళ నా ఈ ఓటమి సిద్ధాంతం గెలవు సిద్ధాంతంగా పరిణమించవచ్చు. నేను నిందు గానే చెప్పినట్లు ఇది బహుశా నాదనను ఓటమి సిద్ధాంతానికి చేసే అలవాటే కావచ్చు లేదా మనోస్థైర్యమైన తార్కిక పరిజ్ఞానంవల్ల తేలే విషయం కూడా ఇదే కావచ్చు నా అంచనకనే నేను ఇదివరకే ఒక విషయం చెప్పాను. పోవలిన్ పార్టీలో ఒక వ్యక్తి అధికారం పొంది నాయకత్వము. వదవి ప్రాపకాలంటివి ఉండే మరొకవైపు సన్యాసం త్యాగశీలత ఉన్నాయని

నమస్తుదయిన రాజనీతిజ్ఞుడు నాయకత్వం సన్యాసం లేదా త్యాగశీలం పాత్రను సమపాళ్ళలో సమన్వయించుకుని రెండవ సమంగా అదువుల్ ఉండకోవాల్సి ది ఈ విషయంలో మాలో కొద్దిగా లోపం ఉన్నమాట నిజమే. పోవలిన్ పార్టీలో బహుశా సన్యాసత్వంపాలు త్యాగశీలత పాలు కొంచెం అధికం అయినట్టుగా ఉన్నది అయితే ఈ విషయాన్ని గురించి కొంచెం లోతుగా పరిశీలించినట్లయితే పవంచంలో ఇదివరకు సమాజాన్ని మార్చిన వ్యక్తులం దరిలోనూ పార్టీల సంగతి పనికాదని ప్రక్కకు పెడదాం. చరిత్ర పుటలుగా వైతాళికులుగా ఈ ప్రపంచ గమనాన్ని మార్చిన వారందరిలోనూ రాజకీయజ్ఞత కన్నా సన్యాసత్వం. త్యాగశీలత అధికంగా ఉన్నందువల్లనే వారు తమ లక్ష్యాలను సాధించుకోగలిగారన్న విషయం స్పష్టం కాగలదు ఏను కీనును తీసుకోండి. రాజనీతిజ్ఞతలో పూరిగా ఓడిపోయిన వ్యక్తి రాజకీయంగా మూడు వందల సంవత్సరాలు ఓటమిని ఎదుర్కున్నారాయన ఇంకా ఎక్కువ కాలం దాకా ఓడిపోతున్నారనవచ్చు జాతిని అభివృద్ధి పరచి జాతిని పరోన్నతి శిఖరాలకుతీర్చాలన్న ఆయన ఆకాంక్ష రాజకీయంగా ఎలా తిల్లకిండు లోతున్నదో పరిశీలించండి పోటుకు పట్టాడు 50 లక్షల మంది యాదుల్ని హతమార్చాడు అందకని ఏను కీన్సులో రాజనీతిజ్ఞతకు చెందిన భాగం బాలా బలహీనంగా ఉండేది సన్యాసత్వానికి చెందిన అంగం బాలా బలీయంగా ఉండేది.

ప్రపంచంలో ఇటువంటి మహాపురుష ప్రవక్త ఒక్కనిలోనే అటు నాయకత్వపు అంశం ఇటు సన్యాసత్వపు అంశం సమపాళ్ళలో ఉండేది. నాయకత్వ రంగంలోనూ ఆయన విజయం సాధించాడు అంతే కాదు రెండు రంగాల్లో ను ఆయన తన జీవితకాలంలోనే విజయాన్ని సాధించుకోగలిగారు మహాత్మాగాంధీ విషయం పచ్చినప్పుడు ఆయనలో నాయకత్వపు అంశం లేదా రాజనీతిజ్ఞత అంశం ఒకవైపు సన్యాసత్వం లేదా త్యాగశీలతా అంశం మరోవైపు రెండు సమంగా ఉండేవని చెప్పడం కష్టం ఆయనలో రాజనీతిజ్ఞతపాలే కొంచెం ఎక్కువగా ఉండేదేమో నని నాకనిపిస్తూ వుంటుంది.

ఈ విషయాలన్నింటినీ అవగాహన చేసుకుని ఈ విధమైన రాజకీయాలను చేపట్టి, సన్యాసత్వాన్ని రాజనీతిజ్ఞతను అధికార ప్రాపకి సమాజ పరివర్తనాన్ని మూడవ భవిష్యత్తునూ దానితోబాటు నేటి ప్రపంచంలో ఉంటున్నటువంటి గద్దెలను ఆక్రమించుకొని వాటిమీద తిష్టవేయాలన్న అభిలాషనూ, మరోమాటలో చెప్పాలంటే అన్యాయంతో పోరాటాన్ని న్యాయాన్ని స్వయంగా నిర్మించాలన్న అభిలాషనూ, అభిలాషనూ